TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU






ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 36 శనివారం 19 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

### స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్
# భారీ విరాళం

- వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ
- హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌ను కలిసి అందచేత


హైదరాబాద్, (అక్టోబర్ 18) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన

2లో



### డేరా బాబాకు
# సుప్రీం షాక్

న్యూఢిల్లీ (అక్టోబర్ 18) : డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. 2015లో గురుగ్రంథ్ సాహిబ్‌ను అపవిత్రం చేశారనే ఆరోపణలపై నమోదైన కేసుపై పంజాబ్-హర్యానా హైకోర్టు ఇచ్చిన స్టేను అత్యున్నత న్యాయస్థానం శుక్రవారంనాడు తొలగించింది. దీంతో ఈ కేసు తిరిగి విచారణకు రానుంది. సుప్రీంకోర్టు 'స్టే' ఎత్తివేడంతో పాటు నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని డేరాబాబాను ఆదేశించింది. బర్గారీలో గురుగ్రంథ సాహెబ్‌ను



అపవిత్రం చేశారనే ఆరోపణలను డేరా బాబా ఎదుర్కొంటున్నారు. దీనిపై మూడు కేసులు నమోదు కాగా, విచారణపై హైకోర్టు గత మార్చిలో స్టే ఇచ్చింది. దీనిని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. డేరాబాబాకు ఇప్పటికే హత్యాచారం, హత్య కేసులో 20 ఏళ్ల జైలుశిక్ష పడంది. హర్యానాలోని రోహ్‌తక్ సునారియా జైలులో ఆయన శిక్ష అనుభవిస్తున్నారు.

### శ్రీశైలానికి
# భారీగా వరదనీరు

- ఒక్కగేటు ఎత్తి నీటి విడుదల

నంద్యాల, (అక్టోబర్ 18) : ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలానికి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. ఒక క్రస్టు గేటు 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నిండా నీళ్లు, గేట్లు ఎత్తడంతో దిగువకు వస్తున్న నీళ్లతో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు కనుల విందు చేస్తుంది. శ్రీశైలం ప్రాజక్టు పరిసర ప్రాంతాల్లో ప్రకృతి అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్న వరద నీటితో ఇన్

2లో

### మూసీపై సిఎం రేవంత్ వ్యాఖ్యలు
# అర్థరహితం

- చర్చకు తాము సిద్దంగా ఉన్నామన్న హరీష్ రావు
- మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి



హైదరాబాద్,(అక్టోబర్18):మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ

2లో

### గ్రూప్ 1 అభ్యర్థులకు
# బిగ్ షాక్.. కీలక తీర్పు

తెలంగాణ గ్రూప్ 1 పరీక్ష రాసే అభ్యర్థులకు బిగ్ షాక్ ఇచ్చింది రాష్ట్ర హైకోర్టు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరీక్షలు వాయిదా వేయాలన్న గ్రూప్ - 1 అభ్యర్థుల రిట్ అప్పీల్‌ను హైకోర్టు




డివిజన్ బెంచ్ కొట్టేసింది. సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 పరీక్షాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 31,383 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఆంక్షలు విధించారు

2లో

### ఉచిత బస్సు
# ప్రయాణం ఎప్పుడు

## కూటమి సర్కార్‌కు షర్మిల సూటి ప్రశ్న



విజయవాడ, (అక్టోబర్ 18) : ఉచిత బస్సు ప్రయాణంపై కూటమి ప్రభుత్వాన్ని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పలు ప్రశ్నలు సంధించారు. శుక్రవారం విజయవాడ బస్టాండ్ నుంచి తెనాలికి వెళ్ళే పల్లెవెలుగు బస్సులో షర్మిల ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులో టిక్కెట్ కొని.. ఉచితం ఎప్పుడిస్తారు అంటూ సర్కార్‌కు సూటి ప్రశ్న వేశారు. ఉచిత ప్రయాణం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు పీసీసీ చీఫ్ పోస్ట్ కార్డు రాశారు.

ఆర్టీసీకి డబ్బులు చెల్లించాల్సి వస్తుందనా...

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయిందని.. అయినా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని

2లో

### యాదగిరిగుట్టలో
# భక్తులకు సౌకర్యాలు మెరుగు

- మంత్రి కొండా సురేఖ వెల్లడి

హైదరాబాద్, (అక్టోబర్ 18) : యాదగిరిగుట్టలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆలయంలో 14చోట్ల మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. 47 చోట్ల టాయిలెట్స్ నిర్మించినట్లు చెప్పారు. విష్ణు పుష్కరిణీ గుండాన్ని ఏర్పాటు చేశామన్నారు. చంటి బిడ్డ తల్లులకు ప్రత్యేక లాంజ్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల సౌకర్యం కల్పించామని చెప్పారు. రూ. 15కోట్లతో దాతల సహాయంతో అన్నదాన సత్రం నిర్మించామని మంత్రి కొండా సురేఖ అన్నారు. 60కిలోల బంగారు తాపడంతో రాజగోపురం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. లడ్డూ నాణ్యతలో జాగ్రత్తలు తీసుకుం టున్నామని అన్నారు. భద్రాద్రి అభివృద్ధి



కోసం కొత్త మాస్టర్ ఎలాన్ సిద్ధం చేస్తున్నామని అన్నారు. రూ. 3 కోట్లతో జానకి సదనం నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయానికి సంబంధించిన 24 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్నామని

2లో



### రాష్ట్రంలో మరోసారి
# భారీగా వర్షాలు

## విశాఖ, కాకినాడల్లో ఎడతెరిపిలేని వానలు

విజయవాడ, (అక్టోబర్ 18) : రాష్ట్రంలో మరోసారి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. విశాఖపట్నం, కాకినాడలో ఎడతెరపిలేకుండా వర్షాలు పడుతున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. విశాఖ ఆర్కేబీచ్, కాకినాడ తీరాల్లో పెద్ద ఎత్తున అలలు ఎగిసిపడటంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కాకినాడ ఉప్పాడ వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారిపోయింది. శుక్రవారం కూడా

2లో

# సంపాదకీయం

## మోదీజీ, హిమాలయాల ఘోష వినరా?

హిమాలయ ప్రాంతాల, ప్రజల అభివృద్ధి విషయమై మనకు ఒక సమగ్ర విధానం ఉన్నదా? స్వాతంత్ర్య తొలి దశాబ్దంలోనే సమగ్ర 'హిమాలయన్ విధానం' భారత్‌కు అవసరం అని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా నొక్కి చెప్పారు ఇంజినీర్, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ నేతృత్వంలో లేహ్ నుంచి న్యూఢిల్లీకి లద్దాఖ్ వాసుల చరిత్రాత్మక పాదయాత్ర ప్రస్తుత పాలకులకు లోహియా డిమాండ్‌ను గుర్తుచేసేందుకు తోడ్పడవచ్చు. భారత్, చైనా సరిహద్దుల్లోని భారత పౌరులు నెల రోజుల పాటు 1000 కిలోమీటర్లు నడిచి తమ జాతీయ రాజధానికి చేరుకున్నప్పుడు వారు చెప్పదలుచుకున్నది వినడం దేశ పాలకుల కనీస ధర్మం కాదూ? అయితే జరిగిందేమిటి? ఢిల్లీలో హఠాత్తుగా సెక్షన్ 144 విధించి, వందల మైళ్ల దూరం నడిచి వచ్చిన లద్దాఖ్ ప్రజలను చట్టబద్ధమైన కారణం లేకుండానే నిర్బంధించారు. గాంధేయ పద్ధతుల్లో నిరసన దీక్ష నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారు. లద్దాఖ్ భవన్‌లో నిర్బంధితులు అయిన సోనమ్ వాంగ్ చుక్ అక్కడే నిరసన దీక్ష ప్రారంభించి కొనసాగిస్తున్నారు. తమకు సంఘీభావంగా దీక్షలో పాల్గొనాలని ఇతరులను వాంగ్ చుక్ ఆహ్వానిస్తే పోలీసులు ఆయన మద్దతుదారులపై విరుచుకుపడి పలువురిని నిర్బంధించారు. లద్దాఖ్ పౌర సమాజ సమూహాలు అయిన లేహ్ అపెక్స్ బాడీ (ఎల్‌పిబి), కార్గిల్ డెమొక్రాటిక్ అలయెన్స్ (కెడిఏ) ఆధ్వర్యంలో లద్దాఖీలు ఎన్నో నెలలుగా ఆందోళన చేస్తున్నారు. అయినా వారి సమస్యలు, డిమాండ్లను విశాల భారతావని పట్టించు కోవడమే లేదు. ఇటీవలి కాలంలో హిమాలయన్ ప్రాంతాలలో సంభవించిన వివిధ ఘటనలపై మనం సుసంగతమైన అవగాహన పెంపొందించుకోవల్సిన అవసరమున్నది. లద్దాఖ్‌లో పెల్లుబికిన ప్రజల నిరసన వాటిలో ఒకటి మాత్రమే. ఇతర ఘటనలు: అధికరణ 370 రద్దు అనంతరం కశ్మీర్‌లో సంభవిస్తున్న పరిణామాలు, ఉత్తరాఖండ్‌లో భారీ భూపాతాలు, నేపాల్‌లో ప్రభుత్వం మార్పు, సిక్కింలో వెల్లువెత్తిన ఆకస్మిక వరదలు, చైనాకు భూటాన్ సన్నిహిత మవడం, అసోంలో ఎన్‌పిఆర్ కల్లోలం, మణిపూర్‌లో అంతర్యుద్ధం మొదలైనవి. ఈ ఉపద్రవాలు అన్నిటినీ మనం సమగ్ర, నిష్పాక్షిక దృక్పథంతో అర్థం చేసుకోవాలి. మరి మనం వాటిని భౌమ రాజకీయ, అంతర్గత భద్రత, ప్రాకృతిక విపత్తు, జాతుల వైరంకు సంబంధించిన ఘటనలుగా భావిస్తున్నాం. అయితే హిమాలయ ప్రాంతాలు, రాజ్యాల మధ్య పరస్పర సంబంధాలు, అవి ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సమగ్ర దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఏడు దశాబ్దాల క్రితమే డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా విజ్ఞప్తి చేశారు. పశ్చిమాన ఉన్న పఖ్తూనిస్తాన్ నుంచి తూర్పున ఉన్న బర్మా దాకా విశాల హిమాలయ పర్వత సీమలలోని వివిధ ప్రాంతాల, ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక పరిపూర్ణ ప్రజాస్వామిక దృక్పథాన్ని అనుసరించాల్సిన అవసరమున్నదని లోహియా స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశానికి తొలినాళ్లలోనే చైనా విస్తరణ వాదం నుంచి ముప్పు వాటిల్లిన నేపథ్యంలో హిమాలయన్ విధాన రాజకీయ కోణాలకు లోహియా ప్రాధాన్యమిచ్చారు. భారత్‌కు ఎదురవుతున్న బాహ్య, అంతర్గత సవాళు ఎలా ముడివడి ఉన్నదీ ఆయన విశ్లేషించారు. భారత్ లోపల, బయట హిమాలయన్ ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం ఆయన నిలబడ్డారు. టిబెట్, నేపాల్ పాలకులకు వ్యతిరేకంగా ఆయా దేశాల ప్రజలు చేస్తున్న పోరాటాలకు భారత్ మద్దతునివ్వాలని ఆయన ప్రతిపాదించారు. కశ్మీర్, నాగాలాండ్ తిరుగుబాటుదారులతో ప్రజాస్వామిక చర్చలు జరపాలని ఆయన వాదించారు. ఈశాన్య భారత రాష్ట్రాలలో ఆదివాసీలు, ఆదివాసీయేతరులను సామాజికంగా, భౌతికంగా వేర్వేరుగా ఉంచాలన్న వెర్రియర్ ఎల్విన్ ప్రతిపాదిత గిరిజన విధానాన్ని లోహియా తీవ్రంగా వ్యతిరేకించారు. హిమాలయన్ విధానంపై లోహియా దార్శనికత ఆ ప్రాంత ప్రజల మధ్య బహుళ సమైక్యతలను ఆకాంక్షించింది. అవి: హిమాలయన్ ప్రాంతంలోని వివిధ దేశాలలో నివసిస్తున్న ప్రజల మధ్య ఐకమత్యం, భారతదేశ పౌరులతో ఇరుగు పొరుగు దేశాల ప్రజల ఏకత్వంబీ హిమాలయ ప్రాంతాల సంస్కృతులు, సమాజాలు, విశాల భారతావనిలోని వివిధ సమాజాల, సంస్కృతుల మధ్య సమైక్యతను ఆయన ప్రగాఢంగా ఆకాంక్షించారు. హిమాలయ ప్రాంతం పట్ల లోహియా వలే శ్రద్ధాసక్తులు, సహానుభూతిని చూపిన విజ్ఞులు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు మహా పండితుడు, మహోన్నత రచయిత, నిత్య సంచారజీవి అయిన రాహుల్ సాంకృత్యాయన్ కాగా రెండవ వ్యక్తి తాత్త్విక యాత్రికుడు కృష్ణనాథ్. హిమాలయ ప్రాంతాల పట్ల మరింత శ్రద్ధాసక్తులు చూపవలసిన అవసరం ఉన్నదనే వాస్తవాన్ని సోనమ్ వాంగ్ చుక్, ఆయన సహచరులు మనకు గుర్తుచేశారు. అంతేకాకుండా మన కాలంలో హిమాలయన్ విధానం ఎలా ఉండాలి, దాని ఉపయుక్తత ఏమిటి అనే విషయమై మన అవగాహనను విశేషంగా మెరుగుపరిచారు. ఢిల్లీ లేదా పుదుచ్చేరిలో వలే ప్రజలు ఎన్నుకున్న శాసనసభతో లద్దాఖ్‌ను కూడా ఒక పూర్తి స్థాయి రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసి లద్దాఖ్ ప్రజలకు ప్రజాస్వామిక పాలన సమకూర్చాలని వాంగ్ చుక్ డిమాండ్ చేశారు. జమ్మూ-కశ్మీర్‌లో తమ ఉనికి దశాబ్దాల పాటు పూర్తిగా ఉపేక్షింపబడినం దున తాము ఎన్నుకున్న, తమకు జవాబుదారీగా ఉ ండే ప్రభుత్వ పాలనను లద్దాఖ్ ప్రజలు కోరుకుంటున్నారు.

## స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ భారీ విరాళం

విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దీనికోసం వందకోట్లు కేటాయించింది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ నేతృత్వంలో ఓ ప్రతినిధులు బృందం శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుంది. తెలంగాణలో స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి రూ. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు. దానికి సంబంధించిన చెక్కును అదానీ సిఎం రేవంత్ రెడ్డికి స్వయంగా అందజేశారు. లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ అడ్మిషన్ పక్రియ పూర్తైంది. టీచింగ్ సైతం నడుస్తోంది. ఈ సందర్భాంగా తెలంగాణ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ శ్రీ గౌతమ్ అదాని గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.' అని ముఖ్యమంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడు

విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడు అని అడుగుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వారంలో అమలు చేశారని... ఏపీలో పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. ఆర్టీసీకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందనా అని అన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ 20 లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని.. రోజు మహిళల ద్వారా రూ.7 కోట్ల ఆదాయం... నెలకు రూ.300 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ఉచిత ప్రయాణం కల్పిస్తే... ఈ రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వాల్సి వస్తుందని భయమా అని నిలదీశారు.

ఇది చాలా మంచి పథకం

"మహిళల ఓట్లు తీసుకున్నారు. హామీ ఇచ్చారు. ఇప్పుడు మహిళల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేయలేరా ?. మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పథకాలు మహిళలవే. ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు. ఇలాంటి తక్కువ ఖర్చు పథకం మీకు అమలు చేయడానికి ధైర్యం రావడం లేదు. మీకు ఇష్టం వచ్చినప్పుడు అమలు చేస్తారా. ఇదే అమలు చేయనప్పుడు ఇక పెద్ద పథకాల సంగతి ఏంటి. 5 ఏళ్లు ఇలానే కాలయాపన చేస్తారా. ఎప్పుడు అమలు చేస్తారు అని ప్రజలు అడుగుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు భద్రత ఉంటుంది. ఎంతో మంది మహిళలు బస్సులను ఆశ్రయిస్తారు. ఇది చాలా మంచి పథకం. సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఉచిత ప్రయాణం అమలు చేయండి. అదే విధంగా మహిళల కోసం పెట్టిన పథకాలు వెంటనే అమలు చేయండి. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వండి. ఇప్పటికే మార్కెట్‌లో అన్ని ధరలు పెరిగాయి. మహిళల మీద భారం పడుతోంది. మహిళలకు భరోసా కావాలి. మహిళలకు భద్రత విషయంలో ముందడుగు పడాలి" అని చెప్పుకొచ్చారు.

ఇది చూసైనా..

" రాష్ట్రంలో నెల రోజుల్లో హత్యాచారాల మీద రిపోర్ట్ తీశాం. అన్ని పెపర్ల నుంచి ఆర్టికల్స్ సేకరించాం. 99 కే మద్యం ఇస్తే మహిళల మీద హత్యాచారాలు పెరుగుతాయి. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్య మంత్రికి పోస్ట్ కార్డు పంపిస్తున్నాం. రాబోయే రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తన పోస్ట్ కార్డులు పంపిస్తాం. ఇది చూసైనా వెంటనే చంద్రబాబు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి" అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో మరోసారి భారీగా వర్షాలు

కాకినాడ నగరంలో కుండపోత వర్షం కురిసింది. రెండు గంటల నుంచి ఏకధాటిగా వాన కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. భారీ వర్షం నేపథ్యంలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులకు బ్రేక్ పడింది. బార్జీల నుంచి నౌకలకు బియ్యం రవాణా నిలిపివేశారు అధికారులు. అటు ప్రకాశం జిల్లా మార్కాపురం, తర్లుపాడు, పెద్దారవీడు మండలాల్లో వేకువజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. మార్కాపురం మండలం బొడిచర్ల వద్ద గుండ్లకమ్మ వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. తర్లుపాడు - మార్కాపురం మధ్య కొండ వాగు ప్రవహిస్తోంది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. తుంగభద్ర జలాశయం, శ్రీశైలం జలాశయానికి భారీగా ఇన్‌ఎలో వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడదల చేస్తున్నారు. తుంగభద్ర జలాశయం నుంచి 10 గేట్ల ద్వారా నీటిని అధికారులు విడుదల చేశారు. పూర్తి స్థాయి నీటి మట్టం1633 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటి మట్టం 1631.93 అడుగులకు చేరింది. అలాగే ఇన్ ఎలో 50,593 క్యూసెక్కులు, అవుట్ ఎలో 36,799 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలకు గాను.. ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 101.500 టీఎంసీలుగా నమోదు అయ్యింది..ఇటు నంద్యాలలోని శ్రీశైలం జలాశయానికి వరద నీరు కొనసాగుతోంది. ఇన్ ఎలో 79,536 క్యూసెక్కులు, ఔట్ ఎలో : 67,626 క్యూసెక్కులుగా నమోదు అయ్యింది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.50 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలకు గాను.. ప్రస్తుతం 212.9198 టీఎంసీలుగా కొనసాగుతోంది. మరోవైపు కుడి గట్టు, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

## నేడు జిల్లాలో హైకోర్టు జడ్జి జస్టిస్ విజయ్ సెన్ రెడ్డి పర్యటన

మెదక్ : నేడు తెలంగాణా హై కోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా జడ్జి లక్ష్మీ శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 8.15 గంటలకు ఏడుపాయల టెంపుల్ దర్శనానికి విచ్చేస్తారని, 09.00 గంటలకు ఏడుపాయల నుండి బయలుదేరి 10.00 గంటలకు అల్లాదుర్గ్ మండలం చేరుకొని కోర్టు కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేస్తారని, అక్కడి నుండి బయలుదేరి మెదక్ చేరుకుంటారని బార్ అసోసియేషన్ తో సమావేశం ఉంటుందని మధ్యాహ్నం 2.30 గంటలకు పర్యటన ముగించుకొని హైదరాబాద్ వెళ్తారని జిల్లా జడ్జి శ్రీమతి లక్ష్మీ శారద వివరించారు

## మూసీపై సిఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం

ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్‌అండ్‌ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం' అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లను కూల్చటాన్ని మాత్రమే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చా రన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ పక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్టాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు. '

## గ్రూప్ 1 అభ్యర్థులకు బిగ్ షాక్.. కీలక తీర్పు

అధికారులు. బీఎన్ఎస్ఎస్ 163 యాక్ట్ ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద ఐదుగురికన్నా ఎక్కువ మంది గుమికూడరాదని హెచ్చరించారు.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు..

ఇదిలాఉంటే.. తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని ప్రధాన న్యాయమూర్తికి తమ న్యాయవాది వివరించారని విద్యార్థులు చెప్పారు. సోమవారం రోజు మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రకటిస్తూ విచారణను వాయిదా వేశారు. జీవో 55నే అమలు చేయాలని విద్యార్థులంతా కోరినా.. సీఎం పెడచెవిన పెట్టారని గ్రూప్ 1 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టుతో మొట్టికాయలు కొట్టించుకోక ముందే ప్రభుత్వం దిగివచ్చి జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతున్న సీఎం.. జీవో 29 వల్ల నష్టపోయే విద్యార్థుల గురించి ఎందుకు స్పందించడం లేదని గ్రూప్ 1 అభ్యర్థులు నిలదీస్తున్నారు.

## యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు మెరుగు

ప్రకటించారు. వేములవాడ దేవస్థానానికి చెందిన 850కోడెలను రైతులకు అందించినట్లు మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీటీడీఏకు ప్రభుత్వం రూ. 70 కోట్లు విడుదల చేసిందని ప్రకటించారు. వెండి పల్లకీలు, బంగారు తాపడం రాజగోపురం నిర్మించాలని నిర్ణయించామన్నారు. రూ.110కోట్లతో బాసర ఆలయ పునర్నిర్మానం చేస్తామన్నారు. అందుకోసం మాస్టర్ ఎలాన్ సిద్ధమైందని అన్నారు. ఆదాయం ఆధారంగా ఆలయాల వర్గీకరణ చేస్తామని వివరించారు. వివాదంలో ఉన్న దేవాదాయ, అటవీ శాఖ భూములపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి కొండా సురేఖ తెలిపారు.


## శ్రీశైలానికి భారీగా వరదనీరు

ఫ్లో పెరిగింది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 93వేల 270 క్యూసెక్కులుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయినీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.50 అడుగులకు చేరింది. ప్రాజక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 212.9198 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లోరెండింటిలోనూ విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. గేట్ల ద్వారా ఔట్ ఫ్లో 95వేల 626 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు అధికారులు.

శనివారం 19-10-2024

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# ఖిల్లా ఘణపురం యువ మోర్చా అధ్యక్షుడుగా కోరిగేల గోపి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: ఖిల్లా ఘనపురం బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు బుచ్చి బాబు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ సమావేశంలో ఖిల్లా ఘనపురం మండల యువ మోర్చా అధ్యక్షుడు గా కొరిగేల గోపి ముదిరాజ్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు బుచ్చి బాబు గౌడ్ నియామక పత్రాన్ని గోపి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరిగేల గోపి ముదిరాజ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి నా మీద నమ్మకం తో యువ మోర్చా మండల అధ్యక్షుడు గా నియమించిన మండల అధ్యక్షుడు,మరియు జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆశన్న గారు,విక్రమ్ గారు,శివశంకర్ గారు,వెంకట రమణ గారు,సత్యనారాయణ గారు పాల్గొన్నారు.

# రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే




హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ %ఎ%143 హన్మకొండ జిల్లా కార్యదర్శి నాయకాపు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా శుక్రవారం రోజున వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు బిఆర్ లేనిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం సదయ్య, అర్షాం రాజకుమార్,గడిపల్లి మధు,బొడిగ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, బూర సారంగపాణి, ఆకుల కుమార్, వీసం సురేందర్ రెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, రాయపురం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచట్లు : వేంసూరు పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న దీపావళి పండుగ దృష్ట్యా నివాస ప్రాంతాలలో పెద్దమొత్తంలో టపాసులు అక్రమంగా నిల్వ లేకుండా చూడాలని ఎస్ హెచ్ఓ, సెక్టార్ ఇంచార్జ్ లను ఆదేశించారు. దీపావళి దుకాణాల కోసం అనుమతి ఖచ్చితంగా తీసుకోవాలని అన్నారు. 5ఏస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

# బాధిత కుటుంబానికి చికిత్స కోసం 450000/- రూ ఎల్ ఓ సి ని అందజేత

## - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండల చిన్న మందడి గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాదర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వెంటనే స్పందించి నిమ్స్ హాస్పటల్ సంబంధించిన చికిత్స కోసం బాధిత కుటుంబానికి శుక్రవారం హైదరాబాద్ లో 450000/-రూపాయల ఎల్ ఓ సి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్యచంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని నిజాయితీతో పని చేయాలి
-పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు
-పెండింగ్ రెవెన్యూ అంశాలపై తహసిల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ప్రభుత్వంలో పని చేస్తున్నప్పుడు మన విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, మనం చేసే పని వల్ల ప్రజల సమస్యలు దూరమవుతాయని, ఆ దృక్పథం మనలో నిరంతరం ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పెండింగ్ రెవెన్యూ అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మండల తహసీల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. పెండింగ్ ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు, పెండింగ్ మీ సేవా దరఖాస్తులు, ధరణి దరఖాస్తులు, పెండింగ్ మ్యూటేషన్, ప్రభుత్వ స్థలాలు, కోర్టు కేసులు, మొదలగు అంశాలపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని, పలుమార్లు చెప్పినప్పటికీ దరఖాస్తులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో తహసిల్దార్ లు అలసత్వం వహించడం పలుమార్లు గమనించామని, ఇదే ధోరణి కొనసాగితే ఖమ్మం జిల్లాలో పని చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఖమ్మం రూరల్ మినహా మిగిలిన మండలాల తహసిల్దార్లు, వరదల నేపథ్యంలో సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి జారీ చేయడంలో ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసిందని అన్నారు. ప్రజల పట్ల మానవతా కోణం లేకుండా పని చేయడం దారుణమని అన్నారు. మనం ప్రజల కోసం మాత్రమే ఉన్నామని, ప్రజల కంటే మేం గొప్ప అనే భావన ఉంటే వెంటనే దానిని తొలగించుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిజాయితీతో పని చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, మండలంలో అధికంగా పెండింగ్ ఉన్న గ్రామాలకు ముందుగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లను పంపి వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ప్రణాళిక ప్రకారం పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నెలల తరబడి పెండింగ్ దరఖాస్తులు ఒకే రోజులో పరిష్కరిద్దాం అనుకునే దృక్పథం మారాలని, ఏ రోజు పని ఆ రోజు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ధరణి సంబంధించి పెండింగ్ దరఖాస్తులు, ఎందుకు పెండింగ్ ఉన్నాయో కారణాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. బల్క్ సమస్యలు ఉంటే ముందుగా వాటిని పరిష్కరించాలని అన్నారు. మండలాల నుంచి ప్రజల ద్వారా రెవెన్యూ శాఖ, తహసిల్దార్ పని తీరుపై మంచి స్పందన లేదని అన్నారు. నిజాయితీతో పనిచేసే ఉద్దేశం ఉంటేనే ఖమ్మంలో పని చేయాలని, అవకతవకలకు పాల్పడాలనే ఆలోచన వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏ. ఓ. అరుణ, తహసిల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచండి

నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే ఆధునిక పుస్తకాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గ్రంథాలయ సంస్థ ఇన్చార్జ్ లైబ్రరీయన్ ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు గ్రంథాలయానికి ఎంతమంది పాఠకులు వస్తున్నారు, డిమాండ్ మేరకు పుస్తకాలు తెప్పిస్తున్నారా లేదా అని ఇన్చార్జి లైబ్రరీను ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపు జరిగిన వెంటనే పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను తెప్పించి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయంలో కంప్యూటర్ సిస్టంలు కూడా తక్కువగా ఉన్నాయని ఆన్లైన్ పరీక్షలకు ప్రిపేర్ ప్రిపేర్ అవ్వడానికి అవసరమయ్యే కంప్యూటర్ సిస్టములను కూడా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



# మహేష్ యూత్ ఆధ్వర్యంలో మెగా రక్త దానం మరియు కంటి పరీక్షల శిభిరం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలో చిన్న గోపతి గ్రామంలో జిల్లా మహేష్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్త దాన శిభిరం మరియు కంటి చికిత్స క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ నిర్వాహకులు మాట్లాడుతూ....తలసేమియా తో బాధ పడుతున్న పిల్లలకు ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మీరు ఇచ్చే రక్తం తలసేమియా పిల్లల ప్రాణం కాపాడుతుందని తెలియజేశారు. గ్రామంలో మంచి స్పందన వచ్చిందని అత్యధిక మంది యువత ముందుకు వచ్చి రక్త దాన శిభిరంలో పాల్గొన్నారని తెలిపారు. అంతే కాకుండా అనుభవజ్ఞులైన కంటి డాక్టర్ లచే కంటి చెక్ అప్ క్యాంప్ కూడా నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ సిబ్బంది బి.విక్రమ్ సింగ్ (శిబిరం కో ఆర్డినేటర్),పి.సింధు (ఆప్టోమెట్రిస్ట్),శ్రీకాంత్ (కౌన్సిలర్) పగడాల నాగేశ్వరరావుగారు, యూత్ అధ్యక్షులు జిల్లామహేష్, దునుకు.యలద్రి, కోయిని.శంకర్రావు మాజీ ఉపసర్పంచ్.లక్ష్మి నారాయణ పాల్గొన్నారు

# జిల్లాలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణ పనులు పరిశీలన

నెల్లూరు,తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో చాలా కాలంగా అపర్షికృతం గా ఉన్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణ పనులు పరిశీలించిన్నట్టు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం పొదలకూరు మండలం అంకుపల్లి, చేజర్ల మండలం పెరుమళ్ళపాడు, ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి రైల్వే లైనుకు సంబంధించి అవార్డు అయిన భూయజమానులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అంకుపల్లి గ్రామ రైతులు తమ గోడును జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ, భూములను అవార్డు చేసే సమయంలో రెండు పంటలు పండే సారవంతమైన భూములకు అది తక్కువ ధర నిర్ణయించినందున తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న మామిడి చెట్లకు నిమ్మ తోటలకు కనీస ధర చెల్లించడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ గ్రామానికి ఆనుకొని ఉన్న వామిడపర్తి గ్రామ రైతులకు చెల్లించిన ధరను తమకు కూడా వర్తించే విధంగా చూడాలని కోరారు. చేజర్ల మండలం పెరుమళ్ళపాడు గ్రామ రైతులు మాట్లాడుతూ చిన్న చిన్న కమతాలు ఉన్నటువంటి రైతులు అనేకమంది ఉన్నామని, వారందరికీ మేలు చేకూర్చే విధంగా నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామ రైతులు మాట్లాడుతూ, కేవలం ఒక కిలోమీటర్ పరిధిలో పిల్లర్లు వేసి రైల్వే లైను నిర్మిస్తే తమ గ్రామంతో పాటు పరిసర నాలుగు గ్రామాల ప్రజలకు వరదల సమయంలో మునిగి పోకుండా ఉంటాయన్నారు. అదేవిధంగా మాగాణి భూములను మెట్ట భూములుగా రికార్డుల్లో చూపినందున, నష్టపరిహారం అందుకునే సమయంలో తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణలో రైతులకు చెల్లింపులు చేయడానికి గల ఇబ్బందులను నేరుగా వారి నోటి నుండి తెలుసుకునేందుకు వచ్చామన్నారు. వారి అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా భూముల టైటిల్ విషయమై తగాదాలు ఉన్నటువంటి కేసుల్లో అథారిటీ నిర్ణయించిన మేరకు చెల్లింపులు జరుగుతాయన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ సమయంలో భూముల ధరలు తక్కువగా చూపడంతో నష్టపరిహారం కూడా తక్కువగా అందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వెల్లడించిన అన్ని వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక
శనివారం 19-10-2024
వరంగల్


# ఇందిరా మహిళ డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా డైరీపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మధిర అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేసుకొని దసరా పండుగ నాడు ఎర్రుపాలెం మండలంలో ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా పాల శీతలీకరణ యూనిట్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా డైరీ, ఎర్రుపాలెం మండల మహిళా సమాఖ్య గ్రామంలో పాలు సేకరించి విజయ డైరీ కి తరలించడం జరుగుతుందని, వీరికి సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయడం జరుగుతుందని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో పాల ఉత్పత్తి పెంచే దిశగా గేదె, గడ్డి షెడ్డు ఉన్న పాడి రైతులకు పాడి పశువులు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ పరిధిలోని ఐదు మండలాల్లో ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు సర్వే నిర్వహించి పాడి రైతులను గుర్తించారని, వీరికి పశువులు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ లోపు పాడి రైతులకు పశువులు పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని, పాల ఉత్పత్తిని అంచనా వేస్తూ దానికి తగిన విధంగా పాల సేకరణ కేంద్రాలు, ఇతర సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో పాల ఉత్పత్తి అధికంగా ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇక్కడి నుంచి బి.ఎం.సి పాల తరలింపు రూట్ లను గుర్తించాలని అన్నారు. పాల ఉత్పత్తికి అనుగుణంగా పాల శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద పాల సేకరణ కేంద్రాలకు, పాల శీతలీకరణ కేంద్రాలకు అప్రోచ్ రోడ్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 48 గంటల్లో చెల్లింపులు చేస్తే మన దగ్గరే అధికంగా పాడి రైతులు పాలు పోసే అవకాశం ఉంటుందని, దీనికి తగిన విధంగా పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో 5, 6 గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఉండాలని, ప్రభుత్వ స్థలాల్లో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. విజయా డైరీ గవర్నింగ్ బాడీ పనితీరును పరిశీలించి అదేవిధంగా ఇందిరా మహిళా డైరీ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణుమనోహర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. మొహమ్మద్ నూరుద్దిన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం జిల్లాలో గ్రూప్స్ పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ డా. ఎం. మహేందర్ రెడ్డి, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్షా ప్రశ్నా పత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, 68 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని, మిగతా కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయో లేవో పరిశీలించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. గ్రూప్స్ పరీక్షకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రూప్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజ్జమ్మిల్ ఖాన్ కు సంబంధిత అధికారులు వివరించగా, నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం, నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 28 వేల 468 అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్షలకు హాజరవుతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ నోడల్ అధికారిగా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కాలేజ్, ఖమ్మం ప్రిన్సిపాల్, ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కాలేజ్ ఖమ్మం ప్రిన్సిపాల్ లను రీజనల్ కోఆర్డినేటర్లు గా నియమించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఆర్వో రాజేశ్వరి, ఏసీపీ రమణ మూర్తి, ఏటివో విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం.. ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి





**కోసిగి, తెలంగాణ ముచ్చట్లు :** కోసిగి మండల ఇంచార్జ్ శ్రీ పి మురళీమోహన్ రెడ్డి గారితో కలిసి సాతనూరు,అగసనూరు, కందుకూరు గ్రామాల పల్లెపండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారు పెర్కొన్నారు.

శుక్రవారం కోసిగి మండల పరిధిలోని సాతనూరు, అగసనూరు మరియుకందుకూరు గ్రామాల్లో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు నేతృత్వంలో సర్పంచ్లు శ్రీమతి మంగమ్మ,వడ్డే ఉలిగయ్య,శ్రీమతి హనుమంతి అధ్యక్షతన జరిగిన పల్లె పండుగ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి గారితో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కోసిగి మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి కోసం మొదటి విడతగా 2.50 కోట్ల రూపాయల నిధులతో గుర్తించిన 38ప్రాంతాల్లో సిసి రోడ్లు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిపి ఈరన్న, పీఆర్ డీఈ రంగస్వామి, ఎపిడి లోకేశ్వర, పీఆర్ ఏఈ మాలిక్, ఈఓపీఆర్డీ హరుణ్ రషీద్,ఏపిఒ చంద్రశేఖర్, ఏపియం సత్యమ్మ, మండల నాయకులు, యంపిటీసిలు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే లో భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలి.... డి టీ, మహేష్

## - ఇబ్రహీంపురంలో గ్రామ సభకు 56 అర్జీలు ఇచ్చిన రైతులు




**నందవరం మండలం,తెలంగాణ ముచ్చట్లు :** నందవరం మండల పరిధిలోని ఇబ్రహీంపురంలో రీ సర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగింది. డిటీ తహసీల్దార్ మహేష్ ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపురం గ్రామంలో రీసర్వ్ కి సంబంధించింది మొత్తం 56 అర్జీలు వచ్చాయని డిప్యూటీ తాసిల్దార్ మహేష్ తెలియజేశారు. ఈ సందర్బంగ గ్రామాల్లో సమస్యలు ఆన్లైన్ ద్వారాఆర్ ఓ ఆర్, అడంగల్, ఏదైనా ఎల్పీ నెంబర్ ప్రకారంగా నిర్వహిస్తున్నామని, రీ సర్వేలో సమస్యలున్న రైతులు అర్జీలు పెట్టుకుంటే వాటిని గ్రామ సభ ద్వారా సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. రైతులు రి సర్వేలో భూ సమస్యలు ఉంటే గ్రామ సభలను దరఖాస్తు పెట్టుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, ఇర్మియ మండల సర్వే అక్బర్ బాషా, విఆర్ఓ కొండయ్య, సర్వేర్ తేజస్విని, సీనియర్ సర్వేర్ శేఖరు, చంద్రశేఖర్ మల్లికార్జున్ గౌడ్, వ్యవసాయ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 125 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి, నిషేధ చట్ట ఉల్లంఘన బోర్డులను ప్రదర్శించండి

## - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టంలోని నిబంధనలను అతిక్రమించిన నిర్వాహకులను, సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 125 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి, నిషేధ చట్టం నిబంధనలను అందరికీ కనపడేలా అర్థమయ్యే రీతిలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయలు జరిమానా, డాక్టర్లు అతిక్రమిస్తే సంబంధిత డాక్టర్ల లైసెన్స్ రద్దు తదితర అంశాలను కూడా బోర్డులలో ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని సెంటర్లలో 15 రోజులలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత ఏర్పాటు ఫోటోలను తనకు సమర్పించాలన్నారు. జిల్లాలో 145 ప్రైవేట్ ఆస్పత్రులు, 82 ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని, ఇప్పటివరకు




ఎన్ని అబార్షన్లు జరిగాయి, కారణాలు ఏంటి సంబంధిత వివరాలన్నీ తనకు సమర్పించాలని సూచించారు. జిల్లాలో పురుష స్త్రీ సెక్స్ రేషియో తక్కువగా ఉందని... ఇందుకు సంబంధించి విశ్లేషణాత్మక నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సెక్స్ రేషియో గురించి మండలాల వారీగా సంవత్సరపు డేటాను తీసుకొని పరిస్థితులను నివేదికల్లో పొందుపరచాలన్నారు. ఇప్పటివరకు పోలీస్ సహకారం తీసుకొని ఎన్ని కేసులు నమోదు చేశారు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ప్రశ్నించారు.

# సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు :** స్వీకారం కార్యక్రమం కింద సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు చేపట్టవలసిన పనులను త్వరగా మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, అధికారులతో సమావేశమై స్వీకారం కార్యక్రమం కింద సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వీకారం కార్యక్రమంలో భాగంగా సామాజిక భాధ్యతతో ముందుకు వచ్చి సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకున్న సంబంధిత కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను సమన్వయం చేసుకొని త్వరగా పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ సంక్షేమ వసతి గృహాన్ని ఏ కార్పోరేట్ సంస్థ దత్తతు తీసుకున్నది, సంబంధిత వసతి గృహంలో ఏఏ పనులు చేపట్టాలి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పిల్లల జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లాలో డిఎస్సి-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కొన్ని శతాబ్దాల క్రితం విద్య కొన్ని వర్గాల వారికి మాత్రమే పరిమితంగా ఉండేదని, తరువాత బ్రిటిష్ కాలంలో వారికి అవసరమైన రకంగా మన విద్యా వ్యవస్థను మార్చడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర్యం తరువాత ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ఆ కాలంలో ప్రైవేటు విద్యకు ఆస్కారం లేదని, గ్రామాలలో ఉపాధ్యాయుడు అంటే దేవుడితో సమానంగా చూశారని, ఏ సమస్య ఉన్నా ఉపాధ్యాయులు పరిష్కరించేందుకు ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. విద్యలో ప్రైవేటీకరణ రావడంతో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత తగ్గుతూ వస్తుందని, దీనికి ముఖ్య కారణం మనం సాధించిన ఫలితాలను ప్రచారం చేసుకోకపోవడం, ప్రభుత్వ పాఠశాలలపై జరిగిన తప్పుడు ప్రచారాలు మాత్రమేనని అన్నారు. మన దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి దీపం లాంటివారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. డీఎస్సీ పరీక్షలలో విజయం సాధించి మంచి నాణ్యత కలిగిన ఉపాధ్యాయులు నేడు ఎంపిక కావడం జరిగిందని, ఇది ఉపాధ్యాయులకు మొదటి అడుగు మాత్రమేనని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత, వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. రానున్న 30 సంవత్సరాల జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ తెలిపారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉపాధ్యాయులు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చేయాలని, అర్హత ఉన్న సెలవులను పూర్తిగా వినియోగించుకోవచ్చని, అంతకు మించి సెలవులు పెట్టవద్దని అన్నారు. ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని అన్నారు. విధుల నిర్వహణలో ఉపాధ్యాయులకు అనేక రకాల ఒత్తిడులు రావచ్చని, పిల్లల కోసం మనం ఉద్యోగం చేస్తున్నామని అంశాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని అన్నారు. తన చిన్నతనంలో 7వ తరగతి వరకు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ గా ఉన్నానని, అప్పుడు విజయలక్ష్మి టీచర్ పెట్టిన శ్రద్ధ కారణంగా తాను నేడు కలెక్టర్ గా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. పేరెంట్స్ తో జవాబుదారీతనంగా పని చేయాలని అన్నారు. జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజంలో టీచర్ చాలా ఉన్నతమైన వృత్తి, టీచర్ల కారణంగానే మనమంతా నేడు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడం కోసం ఉపాధ్యాయులు చేసే పనులు గొప్ప ఫలితాలు సాధిస్తాయని, మన దగ్గర చదివే పిల్లలను సొంత పిల్లలుగా భావించాలని అన్నారు. మంచి మానవులుగా, భారత దేశ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రభుత్వం 516 మందిని డిఎస్సి-2024 ద్వారా ఎంపిక చేసి, ఉత్తర్వులు జారీచేసిందని, ఇందులో 481 మంది నూతనంగా ఉపాధ్యాయులుగా చేరడం జరిగిందని అన్నారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని విద్యార్థులకు మెరుగైన జీవితం అందించడంలో ఈ ఉపాధ్యాయులు ఎంతో తోడ్పాటు అందించాలని కోరారు. సోమవరం గ్రామానికి చెందిన ఇందిర అనే ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ తాను చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, సమాజంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ నేడు ఉపాధ్యాయురాలి గా ఎంపిక కావడం సంతోషంగా ఉందని, గోపాలపురంలో పోస్టింగ్ వచ్చిందని, ఇక నుంచి గోపాలపురం పాఠశాలలో టీచర్ గా పేరు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రధానోపాధ్యాయులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలి

- గిరిజన విద్యార్థులను పట్టించుకోని అధికారులు
- సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులు లేక గిరిజన విద్యార్థులకు అందని ద్రాక్షగా విద్య
- గిరిజన విద్యార్థులకు చదువు అవసరం లేదా!
-1 నుంచి 8 వరకు తరగతులు,సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక విద్యార్థుల అవస్థలు
-ఆశ్రమ పాఠశాలల గురించి పట్టించుకోని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని వెంటనే బదిలీ చేయాలి
- రెగ్యులర్ అధికారిని నియమించాలి
- వెంటనే సబ్జెక్టు వారిగా ఉపాధ్యాయులను నియమించాలి
- గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ డిమాండ్





**ఆత్మకూరు,తెలంగాణ ముచ్చట్లు :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక విద్య ముందుకు సాగటం లేదని, రెగ్యులర్ అధికారి లేక,అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం వల్ల గిరిజన విద్యార్థులకు విద్య అందటం లేదని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్ నాయక్ అధికారులను కోరారు. శుక్రవారం నాడు ఆత్మకూరు పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు 87 మంది విద్యార్థులు ఉన్నారని,ఐతే ఒకే ఒక ఉపాధ్యాయురాలు, మాత్రమే ఉన్నారని. ఉన్న ఒక్క ఉపాధ్యాయురాలు ప్రధానోపాధ్యాయురాలు బాధ్యతలు మరియు వార్డెన్ బాధ్యతలు చూడాలి.సబ్జెక్టు వారిగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు .తెలుగు, హిందీ,ఇంగ్లీష్,లెక్కల్, సాంఘిక శాస్త్రము, జీవశాస్త్రము సబ్జెక్టులు వారీగా ఉపాధ్యాయులను నియమించాలి. శివపురం చెంచుగూడెం లోని ఆశ్రమ పాఠశాలలోమొత్తం 145 మంది విద్యార్థులు ఉన్నారని వారికి సాంఘిక శాస్త్రము, ఇంగ్లీష్,హిందీ, లెక్కల్,సబ్జెక్టులు బోధించడానికి ఉపాధ్యాయులు లేరని, పాలెం చెరువు చెంచుగూడెం లోని ఆశ్రమ పాఠశాలలో మొత్తం 125 మంది విద్యార్థులు ఉన్నారని, లెక్కల్,సాంఘిక శాస్త్రము,జీవశాస్త్రము బోధించడానికి సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులు లేరని, కొట్టాల చెరువు ఆశ్రమ పాఠశాలలోఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధించడానికి ఉపాధ్యాయులు లేరని, చెంచు గిరిజన విద్యార్థులకు అందని ద్రాక్షగా విద్య మారిందని, జంతు గిరిజన విద్యార్థులకు విద్యా అవసరం లేదా? చెంచు గిరిజన విద్యార్థుల విద్య గురించి అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం చెప్పాలని, ఆశ్రమ పాఠశాలల గురించి పట్టించుకోని ఆ అధికారిని వెంటనే బదిలీ చేయాలని,రెగ్యులర్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని నియమించాలని,పై అధికారులు వెంటనే స్పందించి శ్రీశైలం నియోజకవర్గం లోని, శ్రీశైలంప్రభుత్వఆశ్రమంపాఠశాలలో,శివపురం చెంచుగూడెం లోని ఆశ్రమ పాఠశాలలో మరియు పాలెం చెరువు చెంచుగూడెం లోని ఆశ్రమ పాఠశాలలో సబ్జెక్టు వారిగా ఉపాధ్యాయులనునియమించాలని లేనిపక్షంలో గిరిజన విద్యార్థుల విద్య గురించి గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులకు మరియు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా విస్తృత సమావేశం

**కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు :** కర్నూలు జిల్లా కర్నూల్ టౌన్ నందు ప్రైవేట్ భవనమందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సప్పోగు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నందవరం మండలాల విస్తృత సమావేశాలు జరగడం జరిగింది ఈ సమావేశంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ మాట్లాడుతూ ముఖ్యంగా ఎమ్మిగనూరు నందవరం మండలాలలో అంటరానితనం మానభంగాలు భూకబ్జాలు దళితుల పట్ల చులకన దళితులపై అగ్రకులాల వ్యవస్థ ఆధిపత్యం నడిపించాలని చూస్తున్నాయని అలాంటివి ఎమ్మిగనూర్ నందవరం మండలాల్లో జరగకుండా అరికట్టాలని ఎమ్మిగనూరు నందవరం మండల అధ్యక్షులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు పెద్దముష్టి అబ్రహం మాదిగ ఇకనుంచి ఎమ్మిగనూరు మండలంలో ఏ గ్రామంలోనైనా దళితుల పట్ల అనుచితంగాను దౌర్జన్యంగాను మానభంగం జరిగితే వెంటనే స్పందించి వాళ్లకు శిక్ష పడేంత వరకు పోరాడుతామని అన్నారు.

ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండలం ప్రధాన కార్యదర్శి నాయకంటి ఆదాం మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ పరంపొగు సురేష్ సుమాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలపై అవగాహన లఘుచిత్ర టీం సభ్యులు ను అభినందించిన ఉండవెల్లి ఎస్సై



**గద్వాల, తెలంగాణ ముచ్చట్లు :** జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండలంలో నికంచుపాడు గ్రామంలో ఉండవెల్లి ఎస్సై మహేష్,అలంపూర్ ఎస్సై వెంకటస్వామి అధ్వర్యంలో తీస్తున్న లఘు చిత్రం. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై లఘుచిత్రం తీయడం జరిగింది. ప్రమాదం జరిగిన తర్వాత నేటి సమాజం నిర్లక్ష్య వైఖరి ని డైరెక్టర్ శేషు తీస్తున్న లఘు చిత్రం ప్రాంగణాన్ని సందర్శించిన సందర్భంలో లఘుచిత్ర టీం సభ్యులకు సహకరిస్తున్న కంచుపాడు మాజీ సర్పంచ్ శేషన్ గౌడు ఉండవెల్లి ఎస్ఐ మహేష్ గారిని మర్యాదపూర్వకంగా సాల్వ కప్పి సన్మానించడం జరిగింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
శనివారం 19-10-2024



# విద్యుత్ చార్జీలను పెంచవద్దు

## - విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా
## - పెంచితే మరోసారి విద్యుత్ పోరాటం తప్పదు








**భీమవరం,తెలంగాణ ముచ్చట్లు :** ఇంధనం సర్దుబాటు, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో సుమారు 20 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయవద్దని వేస్తే ప్రజాప్రతిఘటన తప్పదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఎం హెచ్చరించింది. శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలు బిల్లుల రూపంలో విద్యుత్ వినియోగదారులకు అదనంగా వేద్దామనుకుంటున్న 20వేల కోట్ల రూపాయలు భారాలు ను వేయొద్దని డిమాండ్ చేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబురావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచిందని విమర్శించిన చంద్రబాబు మేము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబు నేడు విద్యుత్ సంస్థల ప్రతిపాదన అంగీకరించడానికి సిద్ధపడటం తీవ్రంగా తప్పుపట్టారు ఇంధనం సర్దుబాటు పేరుతో 8114కోట్లు ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో 11826 కోట్లు ప్రజలపై భారాలు వేయాలనుకోవడం దారుణమన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు ఫలితమే ఈ విద్యుత్ భారాలనీ ఈ సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని కోరారు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇసుక కొరతతో ఉపాధి లేక చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మ హత్యలకు పాల్పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలపై భారాలు మోపవద్దని కోరారు. మాటతప్పి విద్యుత్ ఛార్జీలు పెంచితే మరో విద్యుత్ పోరాటం తప్పదని హెచ్చరించారు గత విద్యుత్ పోరాటం అనుభవం చంద్రబాబు నాయుడుకు ఉందని అలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం భీమవరం విద్యుత్తు సబ్ స్టేషన్ ఏఈ వర్మకు సమస్యలతో కూడిన వినతి పత్రం సిపిఎం బృందం అందించింది. సిపిఎం భీమవరం పట్టణ కార్యదర్శి బి. వాసుదేవరావు,ఆకుల హరేరామ్, ఎం వైకుంతం, డి. కళ్యాణి, చల్లబోయిన వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, బి ఆంజనేయులు, డి. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు .

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులతో.. చంద్రబాబు నాయుడు సమావేశం..





**భీమవరం,తెలంగాణ ముచ్చట్లు :** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇంఛార్జులు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం నిర్వహించారు.

# శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న.. ఈస్ట్ గోదావరి ఎస్పీ గుండా నరసింహం దంపతులు



**భీమవరం, తెలంగాణ ముచ్చట్లు :** శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని ఈస్ట్ గోదావరి ఎస్పీ గుండా నరసింహం దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు నిర్వహించినారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందచేసినారు.

# నిరంతర దాతృత్వ మూర్తి కొత్త మహాలక్ష్మి .. 120 మందికి చీరలు పంపిణీ



**భీమవరం,తెలంగాణ ముచ్చట్లు :** ఆధ్యాత్మిక పరురాలు భగవద్గీత పారాయణ బృంద భక్తురాలు, నిరంతర దాతృత్వ మూర్తి కొత్త మహాలక్ష్మి అని పలువురు వక్తలు అన్నారు. స్థానిక సుంకర పద్దయ్య వీధిలోని కొత్త రాధాకృష్ణ మూర్తి నివాసంలో కొత్త మహాలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా 120 మందికి చీరలు, భోజనాలు పంపిణీ చేశారు. సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పారిశ్రామిక వేత్త కొత్త రాధాకృష్ణ మూర్తి సతీమణి మహాలక్ష్మి నిరంతరం పేదల సంక్షేమానికి సేవలు అందించే వారని, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించే వారని, విజయవాడ మాత శివ చైతన్యచే 21 రోజులు భీమవరంలో భగవద్గీత పారాయణం చేయించారని, వారి సేవలు ఎనలేనివని నివాళులర్పించారు. వారి కుమారులు కొత్త శ్రీనివాస్ ప్రతి ఏడాది మా తల్లి పేరిట పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో కొత్త రాధాకృష్ణ మూర్తి, కొండ్రు శ్రీనివాస్, చవ్వ భామ కృష్ణమూర్తి, కొత్త రాంబాబు, డా. కృష్ణమూర్తి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# రైతులు, భూ యజమానులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**కాళ్ళ, తెలంగాణ ముచ్చట్లు :** శుక్రవారం కాళ్ల మండలం జక్కరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రీ సర్వే గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు భూ యజమానులు నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో అక్టోబర్ 18 నుండి అక్టోబర్ 30 వరకు జరగనున్న రెవిన్యూ రీ సర్వే గ్రామసభలలో దరఖాస్తుచేసుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. రీసర్వేకు సంబంధించిన అన్ని రకాల దరఖాస్తులను స్వీకరిస్తామని సంబంధించిన గ్రామాలలో జరిగే సభలలో కానీ మండల తాహసిల్దార్ కార్యాలయంలో కానీ సంబంధిత భూ యజమానులు అభ్యంతరాలను దరఖాస్తులు ద్వారా సమర్పించాలని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సమస్యలు ఉన్న భూ యజమానులు సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని కోరారు. తాహసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ, సర్వే సిబ్బంది సమస్యలను అధ్యయనం చేస్తారని చెప్పారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ కార్యాలయాలయంనకు రావాల్సిన పని లేకుండా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిప్యూటీ సర్వేలు జి.మల్లికార్జున రావు, ఎస్.రాంబాబు, తాహసిల్దార్ జి.సుందర్ సింగ్, మండల సర్వే ఎం.ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వో, గ్రామ సర్వేలు, రైతులు, భూ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటకం అభివృద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించి కార్యచరణను సిద్ధం చేయాలని సంభందిత అధికారులను ఆదేశించిన.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, తెలంగాణ ముచ్చట్లు :** శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టూరిజం అధికారులతో జిల్లా టూరిజం అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు బోటింగ్, వాటర్ ఫాల్స్, జిప్ రైడర్, రోబోటిక్ పౌంటైన్స్, తదితరాలు ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పర్యాటకం అభివృద్ధికి తీరప్రాంతంలో చెప్పాల్సిన ప్రాజెక్టులను గుర్తించాలన్నారు. అలాగే వచ్చే నెల కార్తీక మాసం సందర్భంగా. సముద్ర స్నానాలకు వచ్చే మహిళకు దుస్తులు మారుచుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, సెట్వెల్ సీఈఓ కె.ఎస్.ప్రభాకర్ రావు, జిల్లా టూరిజం అధికారి పట్టాభి పాల్గొన్నారు.

# “ఉచిత కంటి, దంత వైద్య శిబిరం’ ను ప్రారంభించిన.. జుత్తిగ...



**కాళ్ల, తెలంగాణ ముచ్చట్లు :** శుక్రవారం ఉదయం ఉండి నియోజకవర్గంలోని కాళ్ల మండలం కాళ్ళకూరు గ్రామంలో దాట్ల శ్రీదేవి చారిబుల్ ట్రస్ట్ యాజమాన్యం దాట్ల వెంకట రామరాజు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, విష్ణు డెంటల్ కాలేజ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన “ఉచిత కంటి, దంత వైద్య శిబిరం’ ను ప్రారంభించాను. అవసరమైన వారందరికీ ఈ వైద్య శిబిరంలో కళ్లజోళు ఉచితంగా ఇస్తారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహం సందర్శన





**భీమవరం,తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ వసతి గృహాల ప్రతి రోజు సందర్శనలో భాగంగా మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం భీమవరం మండలంలోని దిరుసుమర్రు గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి. సురేష్ బాబు సందర్శించారు. హాస్టల్ రిజిస్టర్ లను తనిఖీ చేసారు. పిల్లలకు ఇస్తున్న మందులను వాటిపై ఉన్న ఎక్స్ పైరీ తేదీలను పరిశీలించారు. హాస్టల్ వార్డన్ హాస్టల్లో ఉన్న సమస్యలను న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. పిల్లలతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు బి.లోకేశ్వరరావు, డి.రవికిరణ్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# జొన్నగిరి పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ, బిందు మాధవ్

**- నేరాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి.**

**- పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించిన ... జిల్లా ఎస్పీ**



కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : అక్టోబర్ 18: జొన్నగిరి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు శుక్రవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ , ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై జయశేఖర్ ఉన్నారు.

# వరిలో ఆకు చుట్టు పురుగు నివారణ






దొనకొండతెలంగాణ ముచ్చట్లు : దొనకొండ మండలం లో వరి సాగు చేస్తున్న రైతు సోదరులు ఆకు చుట్టు పురుగు నివారించాలని మండల వ్యవసాయాధికారి %చీ%. లక్ష్మి నారాయణ తెలియజేస్తున్నారు. ఈ సంవత్సరం సాగర్ కాల్వ కి నీరు వదిలినందువల్ల మన మండలం లో 600 ఎకరాల్లో వరి పంట సాగయ్యింది. ఈ రోజు రామాపురం రైతు సేవా కేంద్ర పరిధిలోపొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా రామాపురం, పడమర లక్ష్మి పురం గ్రామాలలో రైతులతో తో కలిసి వరి పొలాలను సందర్శించి పలు సలహాలు సూచనలు అందజేశారు. ప్రస్తుతం వరి పైరిలో ఆకు చుట్టు పురుగు ఆశించిందని, ఈ పురుగు ఆకు రెండు చివర్లను కలిపి గూడు కట్టుకొని లోపల ఉంటూ పత్ర హరితాన్ని గీకి తినడం వల్ల ఆకులు తెల్లగా మారుతాయి. రైతులు దీనినే మజ్జిగ తెగులు/ తెల్ల తెగులు అని కూడా పిలుస్తున్నారన్నారు. దీనిని నివారించకపోయినట్లయితే పంటల దిగుబడి మీద తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పురుగు సోకిన పొలాల్లో క్లోరోపైరిఫాస్ లీటర్ నీటికి 2%ఎశ్రీ% లేదా క్లోరా నట్రా నిలిప్రోల్ 0.3 %ఎశ్రీ% లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా ఎసిఫేట్ 1.5గ్రాములు చొప్పున 5 మిల్లీలీటర్ల వేపనూనె తో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

అక్కడక్కడ ఆకు కొసలు ఎరుపు లోకి మారి ఎండిపోతున్నాయి. దీనిని నివారించడానికి ఎకరాకు 25 కేజీల పొటాష్ ఎరువును వాడాలి. రైతులు ఎక్కువ మోతాదులో నత్రజని ఎరువుని వాడటం వల్ల పురుగుల ప్రభావం అధికంగా వచ్చేదానికి అవకాశం ఉందన్నారు.. కావున నత్ర జని ఎరువుల వాడకాన్ని తగ్గించి సూచించిన మోతాదులోనే పోటాష్ తో కలిపి వాడాలి. ప్రస్తుత%శీ% వర్షపు జల్లులతో తేమ వాతావరణంనెల్కొన్నందువల్ల ఆకుమచ్చ తెగుళ్ల వచ్చేదానికి అవకాశం ఉందని,ముందు జాగ్రత్తగా కార్బెన్డిజిమ్ మరియు మాంకోజెబ్ రెండు మందులు కలిసి వుండే మందుని నీటికి 2 గ్రాములు చొప్పున చల్లుకోవాలన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



దొనకొండ తెలంగాణ ముచ్చట్లు : వర్షాలు కురుస్తున్నందువల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ. తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని సూచన. దొనకొండ విద్యుత్ శాఖ ఏఈ ఎస్కే నాగూర్ తెలిపారు వర్షాలు కురుస్తున్నందువల్ల విద్యుత్ ప్రమాదాల నుంచి రక్షించుకునేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని దొనకొండ విద్యుత్ శాఖ ఏఈ ఎస్కే నాగూర్ తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంలోని ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, దీనితో నేల తేమగా మారి ఉన్నదని ఆయన చెప్పారు .అందువల్ల ప్రజలు తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, తడిచేతులతో స్టార్టర్లు, మోటార్లు తాకవద్దని, విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దని ఆయన చెప్పారు. విద్యుత్తు లైనులకు చెట్ల కొమ్మలు తగిలినట్లుగా గుర్తించి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా సిబ్బందికి తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంట్లో స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోవద్దని, అంతేగాక విద్యుత్ పరికరాలను తడిచేతులతో తాకవద్దని ఆయన సూచించారు. చిన్న పిల్లలు కరెంటు వస్తువులను తాకకుండా పెద్దలు తగు జాగ్రత్త తీసుకోవాలని, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై ఆరవేయవద్దని, గాలి వర్షం వలన తెగిపడిన విద్యుత్ లైన్లను, విరిగిపడ్డ స్తంభాలను తాక వద్దని, కరెంటు లైన్ ల కింద నిలబడి సెల్ ఫోన్ మాట్లాడవద్దని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ సక్రమంగా అయిందో లేదో గుర్తించి గుర్తించాలని ఒకవేళ డామేజ్ అయి ఉంటే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి తెలియజేయాలన్నారు. పొలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడినట్లుగా లేదా ,విద్యుత్ తీగలు తెగిపడినట్లుగా గుర్తించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సమాచారం అందించి ప్రమాదాల నివారణకు సహకరించాలని నాగూర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఇంకా కొన్ని రోజులు నేల తేమగా ఉంటుందని, విద్యుత్ స్తంభాలు కూడా తేమ కలిగి ఉంటాయని అందువల్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని ఆయన కోరారు.

# ఎస్ఎస్ఏ మాజీ పీవో శ్రీనివాసరావు మృతి బాధాకరం

విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ఇప్పటి వరకు జిల్లాలో సేవలందించిన సమగ్ర శిక్షా అభియాన్ మాజీ ప్రాజెక్టు అధికారి బి. శ్రీనివాసరావు మృతి చాలా బాధాకరమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఏ పని చెప్పినా అంకితభావంతో పని చేసేవారని నిర్ణీత కాలంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేసేవారని గుర్తు చేశారు. మందరిలో ఒక్కడిగా ఉన్న ఆయన ఇటీవల తూర్పుగోదావరి డిపివోగా బదిలీపై వెళ్లారని, ఇప్పుడు శాశ్వతంగా మన నుంచి దూరం అయిపోయారని విచారం వ్యక్తం చేశారు.

# తుగ్గలి పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ, బిందు మాధవ్

**- నేరాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి**

**- పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ**






కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : తుగ్గలి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు శుక్రవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, తుగ్గలి ఎస్సై క్రిష్ణమూర్తి ఉన్నారు.

# జల్ జీవన్ మిషన్ తో ఇంటి ఇంటికి త్రాగునీరు

## ఎస్ సి కాలనీలను పరిశీలించిన దేశాన్ని నెట్వర్క్ అధినేత గురురాజరావు దేశాయ్



నందవరం మండలం,తెలంగాణ ముచ్చట్లు : నందవరం మండల కేంద్రం మైన నందవరం లొ మ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాలమేరకు నందవరం %ంఎ% కాలనీలో( జల్ జీవన్ మిషన్ తో ఇంటింటికీ త్రాగునీరు )అందించాలని ప్రారంభించిన ఈ కార్యక్రమానికి %఑ణూ% మండల నాయకుడు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురు రాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో మరియు %ూాజు% ప్రేమకుమార్ పర్యవేక్షణలో %ంఎ% కాలనీలో 39,40 బూత్ లలో ఈ రోజు పర్యటించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్నగౌడ్,అజయ్, అనిల్, కలెల్లశివ, జేసిబిరాజు, సాదిక్,సజివ్, దానియేలు, శివ, విక్టర్, కేశన్న,రాజేష్, పెదయ్య,మరియు %ంఎ% కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసిన దేవస్థానం ఈఓ సూర్య చక్రధర్ రావు



కోనసీమ, తెలంగాణ ముచ్చట్లు : ఆత్రేయపురం మంత్రి ఆనంకు వెంకన్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన శుభ పత్రికను అందజేసిన దేవస్థానం ఈఓ నల్లం కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం మండలం పరిధిలోని వాడపల్లి గ్రామంలోని శ్రీదేవి. భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ఈ నెల 21 నుండి 29 తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని శుక్రవారం నాడు వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి.

# మానవతా వాది పల్నాటి నాగేశ్వరరావు

ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు : ఒంగోలు పట్టణంలో ని ఎంసీఏ భవన్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సేవకుడు, జర్నలిస్టు, మానవతావాది స్వర్గీయ పలనాటి నాగేశ్వరావు కు ఏపీ ఈజేయు కు ఎనలేని అనుబంధం ఉందని దానిలొ అతను ఒక వ్యవస్థాపక అధ్యక్షుడు అని అతని సేవలు మరువలేనిమనీ కొనియాడారు, నాగేశ్వరరావు మన మధ్య లేకపోయినా మనందరి అభివృద్ధిని కోరుకునే వ్యక్తి అని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273
తెలుగు దిన పత్రిక
శనివారం 19-10-2024


# సినిమా న్యూస్





## బ్రేకప్ గురించి అలా హింట్ ఇచ్చిందా!



మలైకా అరోరా-అర్జున్ కపూర్ రిలేషన్ షిప్ కి బ్రేక్ పడిందంటూ కొంత కాలంగా నెట్టింట ప్రచారం జరుగుతోన్న సంగతి తెలిసిందే. వివాహ బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారనుకుంటే? ఆ బంధం మధ్యలోనే వీగిపోవడం ఏంటనే? అంశంపై బాలీవుడ్ లో చర్చ సాగుతోంది. అయితే విడిపోయినట్లు ఇరువురు నుంచి ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. బాలీవుడ్ లో మీడియాలో వస్తోన్న కథనాలు ఆధారంగానే ఈ చర్చ మొదలైంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మలైకా వ్యక్తిగత జీవితానికి సంబంధించి తాను ఎలా ఉంటాను? అనే అంశాన్ని హైలైట్ చేసింది. %-%ఇంతవరకూ నేను ఏ విషయంలో పశ్చాత్తాపం చెందలేదు. తప్పులు చేస్తూ కొత్త విషయాలు తెలుసుకున్నాను. వ్యక్తిగతంగా, వృత్తి పరంగా ఇలా ఈ స్టేజ్ లో ఉన్నాను అంటే దానికి కారణం నేను తీసుకున్న నిర్ణయాలనే అని బలంగా నమ్ముతాను%-% అంది. దీంతో బ్రేకప్ వార్తలకు మరింత ఆజ్యం పోసినట్లు అయింది. ఇద్దరి మధ్య ఈగో తలెత్తడంతోనే మలైకా ఇలా తన వ్యక్తిగత జీవితం గురించి పంచుకుందనే చర్చ సాగుతుంది. ఎప్పుడూ జంటగా కనిపించే అర్జున్ కపూర్- మలైకా ఆరోరా? ఇప్పుడలా కనిపించడం లేదు. ఒకప్పుడు ఏదైనా ఈవెంట్ కి వెళ్తే జంటగా వెళ్లేవారు. కానీ ఇప్పుడు ఎవరికి వారు సింగిల్ గా హాజరవుతున్నారు. దీంతో బ్రేకప్ పుకార్లు మొదలయ్యాయి. తాజాగా మలైకా వ్యాఖ్యలతో అది నిజమేనా? అన్న సందేహం బల పడుతుంది. అలాగే వృత్తిపరంగానూ మలైకా మనసులో మాట బయట పెట్టింది. ఇంతవరకూ అతిధి పాత్రలు..ఐటం పాటల్లోనే కనిపించా. కానీ ప్రధాన పాత్రలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయింది. ఇంతవరకూ ఈ విషయం ఎక్కడా చెప్పలేదు. వాస్తవానికి మలైకాకి కొంత కాలంగా సినిమా అవకాశాలు రాలేదు. వయసు ముదరడంతో పాటు కొత్త భామల నుంచి పోటీ ఉండటంతో మలైకాకి ఛాన్సులు రాలేదనే ప్రచారం ఉంది.

## స్టార్ సినిమా.. హీరోయిన్ కి మరీ ఇంత అన్యాయమా..?



కోలీవుడ్ భామల్లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటూ వస్తున్న హీరోయిన్ ప్రియా భవాని శంకర్. కెరీర్ మొదలు పెట్టి దశాబ్ద కాలం కావొస్తున్నా కూడా అమ్మడు తమిళ్ లో తప్ప మిగతా ఎక్కడ అంత గొప్ప పేరు తెచ్చుకోలేదు. తమిళ్ లో కూడా స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవడంలో వెనకబడింది ప్రియా భవాని. చేసిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాలు ఇచ్చినా కూడా సరైన ఛాన్స్ లు రాలేదని అంటుంది ప్రియా భవాని శంకర్. ఐతే రాక రాక ఒక స్టార్ ఛాన్స్ వస్తే అది కూడా నిరాశ పరచిందని ఈమధ్య జరిగిన ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. స్టార్ హీరో సినిమాలో ప్రియా భవాని శంకర్ నటించిందట. దాదాపు ఆ సినిమా కోసం ఏకంగా 55 రోజుల దాకా డేట్స్ ఇచ్చిందట ప్రియా భవాని. ఈ సినిమాతో తన కెరీర్ ఊపందుకుంటుందని భావించిన అమ్మడికి సినిమా చూశాక మైండ్ బ్లాక్ అయ్యిందట. సినిమాకు తాను 55 రోజులు పనిచేస్తే పట్టుమని 5 నిమిషాలు కూడా తన పాత్ర లేదని బాధపడిందట ప్రియా భవాని. వెంటనే డైరెక్టర్ కి ఫోన్ చేస్తే హీరోతో మాట్లాడమని అన్నారట. హీరోతో మాట్లాడితే తను కూడా 130 రోజులు పనిచేస్తే అవన్నీ పాటలో పెడతామని అన్నారని ఆయన ఆన్సర్ ఇచ్చారట. అలా స్టార్ సినిమా ఇచ్చిన ఝలక్ వల్ల అలాంటి వాటిలో నటించడం కన్నా యువ హీరోల సినిమాల్లో ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తే బెటర్ అనుకుంది ప్రియా. అందుకే ఆమె మాక్సిమం మీడియం లేదా యువ హీరోల సరసన నటించింది. తెలుగులో కళ్యాణం కమనీయం సినిమా చేసిన ప్రియా భవాని నాగ చైతన్య విక్రం కుమార్ కాంబోలో వచ్చిన ధూత వెబ్ సీరీస్ లో కూడా నటించి మెప్పించింది. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో అదరగొడుతున్న ప్రియా భవాని శంకర్ స్టార్ రేంజ్ కి వెళ్లేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. ఐతే గ్లామర్ షోకి దూరంగా కేవలం అభినయానికి ప్రాధాన్యత ఉన్న పాత్రలు మాత్రమే చేయడం వల్ల ప్రియా భవానికి స్టార్ ఆఫర్లు రావట్లేదా అన్న చర్చ కూడా నడుస్తుంది. ఐతే ఆ చాన్స్ లు వచ్చినా రాకపోయినా తనకు నచ్చిన పాత్రలనే చేయాలని ఫిక్స్ అయ్యింది ప్రియా భవాని శంకర్.

## బాలయ్యతో గొడవ గురించి జూ.ఎన్టీఆర్ ఏమన్నాడంటే?



నటసింహం బాలకృష్ణ, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇద్దరూ నందమూరి ఫ్యామిలీ లెగసీని ముందుకు తీసుకెళు న్నారు. అయితే బాలయ్య, తారక్ ల మధ్య విభేదాలు ఉన్నాయంటూ చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇటీవల కాలంలో వారి మధ్య దూరం బాగా పెరిగిందనే రూమర్స్ వైరల్ అవుతున్నాయి. కారణాలు ఏవైనా ఈ మధ్యకాలంలో బాబాయ్ - అబ్బాయ్ కలిసి ఒకే వేదికను పంచుకోకపోవడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ఈ నేపథ్యంలో గతంలో బాబాయ్ తో విభేదాల గురించి ఎన్టీఆర్ మాట్లాడిన ఓ ఓల్డ్ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. 'నాన్నకు ప్రేమతో' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఎన్టీఆర్, జగపతిబాబు కలిసి యాంకర్ సుమతో ఓ ఇంటర్వ్యూ చేసారు. ఈ సందర్భంగా బాలకృష్ణతో గ్యాప్ రావడం గురించి తాను అడిగితే తారక్ ఏమన్నాడు అనేది జగపతిబాబు వివరించారు. "అసలు బాలయ్యది మీది ఏంటి ఇష్యూ అని నేను తారక్ ని అడిగాను. అది కరెక్ట్ కాదు కదా.. కలిసుంటే బాగుంటుంది కదా అనే జెన్యూన్ ఫీలింగ్ తోనే అడిగాను. దానికి ఎన్టీఆర్ క్లియర్ గా నాకు ఒకటే చెప్పాడు. 'నాకేంటి ఆయనతో ప్రాబ్లమ్ బాబు. నాకు ఏ ప్రాబ్లమ్ లేదు. అసలు ప్రాబ్లం ఏంటి అనేది నాక్కూడా తెలీదు. ఆయన మా నాన్నకు బ్రదర్. నాకు తండ్రి లాంటి వారు. అలాంటిది ఆయనతో నాకేం గొడవ ఉంటుంది. నేనెందుకు మనసులో పెట్టుకుంటాను. ఎప్పటికైనా నేను ఏ విషయంలోనైనా ఓపెన్‌గానే ఉంటాను' అని తారక్ నాతో అన్నాడు" అని జగపతిబాబు తెలిపారు.బాలయ్య గురించి జూనియర్ ఎన్టీఆర్ ఒక్క మాట కూడా ఎక్కువగా మాట్లాడలేదని, ఇది అందరికీ తెలియాలనే చెప్తున్నానని జగపతి బాబు అన్నారు. ఆ సమయంలో పక్కనే ఉన్న తారక్ నవ్వుతూ సైలెంట్ గా జగపతిబాబు చెప్పే మాటలు వింటూ ఉన్నారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాబాయ్ తో అబ్బాయ్ కి ఎలాంటి సమస్య లేదనే దానికి ఇదే ఉదాహరణ అని నందమూరి అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. బాలకృష్ణను తారక్ తన మనసులో తండ్రి స్థానంలో ఉంచారని, అలాంటిది ఆయనతో గొడవలు ఉన్నాయని అనుకోవడం పొరపాటు అవుతుందని మరికొందరు అంటున్నారు. నిజానికి బాబాయ్ - అబ్బాయ్ ఇద్దరూ గతంలో అనేక సందర్భాల్లో ఒకరి మీద ఒకరికున్న అనుబంధాన్ని చాటుకున్నారు. అయితే టీడీపీ అధిష్టానం ఎన్టీఆర్ ని దూరం పెడుతూ రావడం.. ఎన్టీఆర్ కూడా రాజకీయాలకు దూరంగా ఉండటంతో ఫ్యామిలీలో విభేదాలు వచ్చాయేమో అనే అనుమానాలు రేకెత్తాయి. తారక్ పొలిటికల్ ఎంట్రీపై అప్పట్లో బాలయ్య మాట్లాడుతూ "ఎన్టీఆర్ కు భవిష్యత్తు చాలా ఉంది. ఫుల్ టైం రాజకీయాల్లోకి రావాలా వద్దా అనేది వాడి ఇష్టం. వృత్తిని వదులుకుని రాజకీయాల్లోకి రమ్మని అడగలేం కదా. నేను సినిమాలు చేస్తూనే రాజకీయాల్లోకి వచ్చాను. నాన్నగారు కూడా ముఖ్యమంత్రిగా ఉంటూనే సినిమాలు చేశారు"అని అన్నారు. మరో సందర్భంలో ఎన్టీఆర్ ఎంట్రీ టీడీపీకి ప్లస్ అవ్వచ్చు. మైనస్ అవ్వచ్చు. ప్లస్ అయ్యి మైనస్ అవ్వొచ్చు. మైనస్ అయ్యి ప్లస్ అవ్వొచ్చు అంటూ వ్యాఖ్యానించారు. అప్పటి నుంచి ఏదొక సందర్భంలో వీరి మధ్య గ్యాప్ వచ్చిందేమో అనే అనుమాలు రేకెత్తేలా వ్యవహరిస్తూ వచ్చారు. నందమూరి ఫ్యామిలీలో జరిగే ఫంక్షన్స్ లో ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ లు కనిపించడం తగ్గిపోయింది. ఈ ఏడాది జనవరిలో సీనియర్ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద తారక్ ఫ్లెక్సీలను తొలగించడం వివాదంగా మారింది.

## చీర కట్టి చిన్నది భలే క్యూట్ ఉన్నది



అక్కినేని వారి 'మనం' సినిమాలో చిన్న పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్ కు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా మారిన రాశి ఖన్నా తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అయితే స్టార్ హీరోలకు జోడీగా మాత్రం ఈ అమ్మడికి నటించే అవకాశాలు దక్కలేదు. ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్ లో మళ్లీ బిజీ అవ్వాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ తన సొంతం అంటూ ఈ అమ్మడు నిరూపించింది. ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఈ అమ్మడు ఆ తర్వాత వెంటనే జోరు, జిల్ సినిమాల్లో నటించింది. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా ఉన్న రాశి ఖన్నా తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో రాణించాలంటే బరువు తక్కువ ఉండాలి, సన్నగా నాజూకుగా ఉండాలని బరువు తగ్గింది. బరువు తగ్గిన తర్వాత రాశి ఖన్నా మరింత అందంగా కనిపించింది. దాంతో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. ఒకానొక సమయంలో ఖాళీ లేనంత బిజీగా సినిమాలు చేయడం ద్వారా కొన్ని సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందట. ఇప్పుడు మాత్రం కోలీవుడ్‌లో ఈ అమ్మడు సినిమాలు చేస్తోంది. ఇండస్ట్రీలో ఈ అమ్మడి జోరు తగ్గిందని అనుకున్న ప్రతిసారీ ఏదో ఒక మంచి సినిమా పడుతుంది. దాంతో తిరిగి పుంజుకుంటూ ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈమె సందడి కనిపించడం లేదు. అయినా కూడా భవిష్యత్తులో తిరిగి వరుస సినిమాలు చేయడం ఖాయం అంటూ ఇలాంటి ఫోటోలు చూసిన సమయంలో అనిపిస్తుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in